# చిట్టి కథ

- జెన్



## ఒంటరి

'పేదరికంలో ఎవరూ
దగ్గరికి రారు.
కోట్లు సంపాదించాక
ఎవర్నీ దగ్గరికి రానివ్వం.
మొత్తానికి మనిషి ఒంటరే'
.. ఓ కుబేరుడి పశ్చాత్తాపం.



## మౌనం

అతను బహుభాషా వేత్త.
ఏ భాషలో మాట్లాడినా
అర్థం చేసుకోగలడు.
భార్య మౌనాన్ని మినహా.

## మీటింగ్



పిల్లలంతా
కన్నవారితో
పేరెంట్ టీచర్
మీటింగ్‌కు
వెళ్లారు.
ఆ పిల్లవాడు మాత్రం
కన్నవారి ఫొటోతో.



## ముళ్ల గులాబీ

రోజూ అతను అందించే
గులాబీ భలే ఎరుపు
అని మురిసిపోయిందే కానీ..
వేలికొనల రక్తం వల్లే ఆ మెరుపు
అని గుర్తించలేకపోయింది.

## ఎర్రతనం



తాతయ్య కోప్పడగానే
అమ్మమ్మ చామనఛాయ ముఖం
ఎర్రబారిపోయేది.
తన పెళ్లాం ఎర్రగా ఉందని
మురిసిపోడానికే
తాతయ్య కోప్పడేవాడు.